

మందుబాబులకు అడ్డాగా జూనియర్ కాలేజీ

విశాలాంధ్ర - కొత్తూరు: మండలంలోని నివగాం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారింది. కాస్త చీకటి అయితే చాలు మందు సీసాలు, తిను బండారాలతో ఇక్కడకు చేరుకుంటున్నారు. కుప్పలు కుప్పలుగా మద్యం సీసాలు ప్రస్తుతం ఇక్కడ దర్శనమిస్తున్నాయి. గ్రామానికి

దూరంగా ఈ జూనియర్ కాలేజీ ఉండడం కాంపౌండ్ వాల్, గేట్లు అసంపూర్తిగా ఉండడం వల్ల మందు బాబులకు ఈ కళాశాల ఆవరణ తాగడానికి చక్కగా ఉంది. కళాశాలలో విధులు నిర్వహించే సిబ్బందికి ఉదయాన్నే ఈ ఖాళీ మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయని అవన్నీ ఏరివేయించాల్సిన పరిస్థితి నెలకొంటోందని వాపోతున్నారు. కళాశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయొచ్చని పేర్కొంటున్నారు.

శరీర పరిశుభ్రత అవసరం

విశాలాంధ్ర-నందిగాం: విద్యార్థులకు శరీర పరిశుభ్రత అవసరమని రాంపురం పంచాయతీ జయపురం గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గవిరేసు అన్నారు. శనివారం నిర్వహించిన 'ముస్తాబు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలకి వచ్చే ముందు ముఖం శుభ్రం చేసి తల దువ్వుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చిన్నమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం సీతానగరం గ్రామానికి చెందిన తామాడ జ్యోతీశ్ వర్మ అనే నాలుగేళ్ల బాలుడు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయమై కుటుంబ సభ్యులు, టీడీపీ సీనియర్ నాయకులు వాడరేవు కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లి బాలుడు దీన పరిస్థితి, కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించారు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 1,72,875 నగదును వైద్య ఖర్చులు కోసం మంత్రి మంజూరు చేయించారు. బాలుడు తల్లీ శిరీషా, కుటుంబ సభ్యులు మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వాడరేవు కృష్ణారావు, లింగుడూ కుమార్, బత్సల బ్రహ్మానందం, గోపాల్, పాపారావు, రామారావు పాల్గొన్నారు.

వీఆర్వోలకు పని ఒత్తిడి తగ్గించండి

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: వీఆర్వోల పని ఒత్తిడికి తగ్గించాలని మండలంలోని ఒకటి, రెండు తరగతులు వి.ఆర్.ఓ.లు స్థానిక మండల తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేసి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అధిక పని ఒత్తిడి వల్ల కొందరు వీఆర్వోలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నారని,

పనిభారం తగ్గించాలని, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వీఆర్వోలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖతో పాటు పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన పనులు కూడా అప్పగించడం, సమయపాలన లేకపోవడం వల్ల ఎక్కువ గంటలు పనిచేయాల్సి వస్తుందని, కుటంబానికి దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పనిభారాన్ని తగ్గించి, సరైన సౌకర్యాలు కల్పించాలని, వి. ఎస్. డబ్ల్యూ. ఎస్. అటెండన్స్ వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-1, గ్రేడ్- 2 వి.ఆర్.ఓ.లు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వేగవంతమైన సేవలు

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5జీ మొబైల్ ఫోన్లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో 5జీ ఫోన్లు అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం అందించిన 4జీ ఫోన్లు సరిగా పనిచేయక అంగన్వాడీ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఆ సమస్యను గుర్తించిన

కూటమి ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో కూడిన 5జీ నెట్‌వర్క్ ఫోన్లను పంపిణీ చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు నమ్మకం, విశ్వాసంతో తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం, పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అంగన్వాడీ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. కార్పొరేట్ స్థాయికి ధీటుగా చిన్నారులకు విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

రూ. 10 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను ఆధునీకరిస్తామని వెల్లడించారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఎంపిడిఓ, వేంకటేష్ ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని తామరాపల్లి గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు, ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే పాఠశాలలో ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించి, పాఠశాల పరిసరాల్లో మొక్కలు నాటారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ, అల్లిన రమేష్, పంచాయితీ కార్యదర్శి, దివ్యజ్యోతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముస్తాబుపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-కవిటి: విద్యాశాఖ ఎస్ఎస్ఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముస్తాబు కార్యక్రమంపై కవిటి మండలం రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కొత్తపాలెం కస్తూర్బా పాఠశాలలో శనివారం విద్యార్థులకు తహసీల్దార్ బెహరా మురళీమోహనరావు, ఎంపీడీవో యల్.త్రినాథ్, ఎంఈవో ధనుంజయ మజ్జి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులను శుభ్రపరచుట, తలదువ్వుకొనుట, చేతి వేలిగోళ్లను కత్తిరించుట వంటివాటిపై అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతీఒక్కరూ భాగస్వామ్యం కావాలి

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-జలుమూరు/నరసన్నపేట: మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామి కావాలని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని జలుమూరు మండలం చల్లవానిపేట గ్రామానికి విచ్చేసిన

అభ్యుదయం సైకిల్ యాత్ర బృందానికి ఆయన స్వాగతం పలికి, ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఒక ప్రైవేటు కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు వెన్నుముక అయిన యువత మాదకద్రవ్యాలకు బానిస కాకూడదన్నారు. ఒకసారి సరదాగా అలవాటైన మత్తు పదార్థాలు జీవితాన్ని విచ్ఛిన్నం చేస్తాయని, దీనిని అరికట్టేందుకు విద్యా సంస్థలు, తల్లి,తండ్రులు, యువతతో పాటు ప్రతీ ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్, బగ్గు అర్చన, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎస్.ఐ, అశోక్‌బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ కమీషనర్ ఎన్.రమేష్ అన్నారు. శనివారం రత్తకన్న ఉన్నత పాఠశాలలో స్వచ్ఛాంధ్రాం - స్వర్ణాంధ్రా భావనలో భాగంగా ముస్తాబు

కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్గించారు. విద్యార్థులు శుభ్రమైన దుస్తులు ధరించాలని, తినే ముందు ఖచ్చితంగా చేతులు కడుగుకోవాలని సూచించారు. పాఠశాలలో ఉండే విద్యార్థులు పాఠశాల పరిసరాలతో పాటు తాము కూడా పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. మస్టర్ పాయింట్ వద్ద శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రతో కలిసి పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్గించారు. పారిశుధ్య కార్మికులు బాధ్యతాయుంగా పని చేయాలని, తడి పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలని అన్నారు. రెండు చోట్ల స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. సచివాలయాలు, పాఠశాల అధ్యాపక సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్త కుటుంబానికి గొర్లె పరామర్శ

విశాలాంధ్ర-లావేరు: లావేరు మండలం అదపాక గ్రామంలో వైసిపి కార్యకర్త గొర్లె సత్యం కుమారుడు శ్రీరాములు ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని శనివారం ఎచ్చెర్ల మాజీ శాసనసభ్యులు సమన్వయకర్త గొర్లె కిరణ్ కుమార్ పరామర్శించారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. అదే విధంగా గుర్రాలపాలెం గ్రామంలో వైసిపి కార్యకర్త బాదా వెంకటరమణ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దన్నాన రాజి నాయుడు, ఎంపీటీసీ గంట్యాడ సత్యం, మాజీ సర్పంచ్ నడిమింటి కుమారి, నాయకులు కిల్లారి మధు, గంట్యాడ చిన్న సూర్యనారాయణ, సర్పంచ్ షేక్ చాంద్ భాషా, ఎంపిటీసి గంట్యాడ సత్యం, మాజీ సర్పంచ్ నడిమింటి కుమారి, నాయకులు అల్లంపల్లి గోవిందరావు, అల్లంపల్లి సతీష్, రమేష్, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

అందరం కలిస్తేనే స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర సాధ్యం

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-పోలాకి: అందరం కలిసి పనిచేస్తేనే స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే బగ్గు మూర్తి అన్నారు. శనివారం మండలం, మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-



స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, శుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలని పారిశుధ్యం, స్వచ్ఛత, అవినీతి నిర్మూలనలో అధికారులు, ప్రజలు భాగస్వామ్యం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గం సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఎసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, కాయ రవి ఎంపీడీవో సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబులో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: పాతపట్నంలోని దువ్వార వీధిలో గవర్నమెంట్ హై స్కూల్‌లో సీఎం నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా చేపట్టిన "ముస్తాబు కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆరోగ్య అలవాట్ల ప్రాముఖ్యతపైఎమ్మెల్యే అవగాహన కల్పించారు. పిల్లలను భయపెట్టకుండా, మంచి అలవాట్లు పాటిస్తున్న విద్యార్థులను గుర్తించి అభినందించడం ద్వారా స్ఫూర్తి నింపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,మండల నాయకులు,యూనిట్ ఇన్‌ఛార్జులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

భవిత విద్యార్థులకు సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-మెలియపుట్టి: మెలియాపుట్టి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉన్న భవిత విద్యార్థులకు బకెటు, జగ్గు, టవల్, అద్దం, దువ్వెన, పౌడర్, మెయిల్, కట్టర్, హ్యాండ్ వాష్, సబ్బులు తదితర వాటిని పంపిణీ చేసినట్లు పాతపట్నం ఎఎంసి పూర్వపు ఉపాధ్యక్షులు అనుపాన

రాజశేఖర్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో పిల్లలకు పరిశుభ్రత అలవాట్లను నేర్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముస్తాబు అనే కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని పాఠశాలలలోనున్న భవిత (వికలాంగుల) విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి మహాలక్ష్మి, గేదెల గోవిందరావులతో కలిసి విద్యార్థులకు పై సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్లు బూరగాన చిన్నబాబు, మల్లిపెద్ది శ్రావ్య, వైస్ చైర్మన్లు అలచంద్ర స్వప్న, కోట నూకరాజు, గాలి రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

విజయవంతంగా స్మూత్ వాక్ శిబిరం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: ఇటీవల కాలంలో అధిక సంఖ్యాకులుకీల నొప్పులతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానిక జె.సి.ఐ లీ-ఫార్మా సౌజన్యంతో స్థానిక వి.కె.ఎస్ మెడికల్స్ సహకారంతో 'స్మూత్ వాక్' పేరుతో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. వి.జె ఫంక్షన్ హాల్‌లో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా॥ సంతోష్‌కుమార్ సాహు సమన్వయంతో శనివారం నిర్వహించిన శిబిరాన్ని జె.సి.ఐ అధ్యక్షులు కాళ్ళ జయదేవ్ తదితరులు ప్రారంభించారు. డా॥ వెచ్చా సంతోష్ వైద్య శిబిరంలో రోగులకు పరీక్షించారు. వైద్య శిబిరానికి 156మంది హాజరై వైద్య సహాయాన్ని పొందినట్లు జె.సి.ఐ తెలిపింది. రోగులకు ఎముకల సాంద్రత, హిమోగ్లోబిన్, రక్తంలో చక్కెర స్థాయిల నిర్ధారణ, బాడీ కంపోజిషన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జె.సి.ఐ అధ్యక్షులు జయదేవ్ మాట్లాడుతు ప్రతీ ఒక్కరు ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ వహించాలని, వైద్య శిబిరాన్ని సందర్శించిన వారికి ఎముకల ఆరోగ్యంపై వివరించి అవగాహన కల్పించామని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకోవడంతో పాటు తమ

సంస్థ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడంతో భాగస్వాములైన లీ-ఫార్మా ప్రతినిధులు, వి.కె.ఎస్ మెడికల్స్ ప్రతినిధులకు, జె.సి.ఐ ప్రతినిధులు బోయిన శ్రావణ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

దామోదర్ సాగర్ ప్రాజెక్టుకు మహర్దశ

- పలాస ఎమ్మెల్యే కృషి ఫలితం
- ఐదు కోట్ల రూపాయలు మంజూరు
- ప్రాజెక్ట్‌ను పరిశీలించిన ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్

విశాలాంధ్ర-మందస: మండలంలో గల దామోదర్ సాగర్ నీటి ప్రాజెక్టుకు మహర్దశ పట్టనుంది. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఒక్కొక్కటి పూర్తి చేసుకుని వస్తున్న నేపథ్యంలో దీనిలో భాగంగా దామోదర్ సాగర్ ప్రాజెక్ట్ పై ద ృష్టి సారించారు. 2003లో అప్పటి ఎమ్మెల్యే గౌతు శివాజీ క ృషి ఫలితంగా ఏర్పడిన దామోదర్ సాగర్ ప్రాజెక్టు కాలువలు,కొన్ని పనులు అసంపూర్తిగా ఉండి పోవడంతో పూర్తిస్థాయిలో ఆయికట్టుకు సాగునీరు అందక ఆ ప్రాంత రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుత ఎమ్మెల్యే గౌతు శిరీష ద ృష్టికి ఈ సమస్యను ఆ ప్రాంత రైతులు తీసుకురావడంతో దీనిపై స్పందించిన శిరీష ఈ సమస్యను రాష్ట్రస్థాయి సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే స్పందించిన ప్రభుత్వం దామోదర్ సాగర్ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసేందుకు సుమారు 5 కోట్ల రూపాయలు నిధులకు పరిపాలన ఆమోదం పొందింది. వాటిని పూర్తి స్థాయిలో పరిశీలించి టెండర్లు పిలిపించేందుకు సంబంధిత చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ శనివారం జిల్లా అధికార బ ృందంతో దామోదర్ సాగర్ ప్రాజెక్టును పరిశీలించారు. సాగర్ వద్దకు చేరిన ఈ ప్రాంత రైతులు ప్రాజెక్టుకు ఉన్న ఇతర సమస్యలను కూడా ఆయన ద ృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సి ఈ తప్పనిసరిగా వీటిని పూర్తిస్థాయిలో పనులు జరగటానికి ప్రయత్నం చేస్తానని ఈ మారుమూల ప్రాంతంలో ఎన్నో ప్రయోజనాలు కలిగినటువంటి ప్రాజెక్టు ఉండడం ఈ ప్రాంత ప్రజల అద ృష్టమని అన్నారు. దీన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తే సుమారు 800 ఎకరాలకు సాగునీరు పూర్తిస్థాయిలో లభిస్తుందన్నారు. గత ఐదేళ్లలో ఒక్క అధికారి కూడా ఈ ప్రాజెక్టుకు తొంగి చూడలేదని ఎమ్మెల్యే గౌతు శిరీష క ృషితో ఈ ప్రాజెక్టుకు మంచి రోజులు వచ్చాయని ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్ రావు, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, మందస మండల పార్టీ అధ్యక్షుడు భావన దుర్యోధన, మందస పీఏసీ చైర్మన్ తమరి భాస్కర రావు, కూటమి నాయకులు కొర్ల కన్నారావు, ముంజేటి చంద్రశేఖర్, ముంజేటి పాపారావు, సాలిన మాధవరావు అగ్గున్న జయరాజు, డొంకూరు తిరుపతి, రట్టీ లింగరాజు, స్థానిక నీటి సంఘం అధ్యక్షులు దుర్యోధన, పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.

అధిక వడ్డీ వసూలు ఎలా సాధ్యం..!

- మెప్మా అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర-కవిటి: మహిళా సంఘాలకు ప్రభుత్వం ఇచ్చే రుణాలపై అదనంగా వడ్డీ వసూలు చేయటం ఎలా సాధ్యమని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ ప్రశ్నించారు. ప్రజాఫిర్యాదుల మేరకు ఇచ్ఛాపురం మున్సిపాలిటీకి

చెందిన మెప్మా అధికారులతో శనివారం ఆయన క్యాంపు కార్యాలయం రామయ్యపుట్టుగలో సమీక్ష నిర్వహించారు. మహిళలు సంఘంగా ఏర్పడిన తర్వాత బ్యాంకు నుంచి రుణాన్ని పొందుతూ పొదుపు పాటించే వారికి సక్రమంగా రుణాలు అందిస్తున్నారు. అలాగే పట్టణ సమాఖ్య నుంచి సంఘ సభ్యులకు అందించే రుణాలకు అధిక శాతం వడ్డీ ఎలా వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు.సంఘాల సభ్యులకు ఇచ్చే రుణంపై రూ. 1,50లు వసూలు చేయటానికి కారణమేమిటని సిబ్బందిని ప్రశ్నల వర్షం కురిపించారు.వడ్డీ పెంచితే గౌరవవేతనం అదనంగా అందుతుందని పెంచటం జరిగిందని మహిళా సంఘాల ప్రతినిధులు తెలిపారు. మహిళలు లబ్ధిపొందాలని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఎలా నిర్ణయాలు తీసుకుంటారో తెలియపర్చాలని కోరారు. అందుకు సమీక్షకు హాజరైన ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.వెంకటరావుతో పాటు సిబ్బంది సమాధానం చెప్పలేకపోయారు. ప్రజలనుంచి పిర్యాదులు వచ్చిన మేరకు ప్రశ్నిస్తున్నానని ఇకపై ఇలా జరిగితే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే బి.అశోక్ హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిదిలోని 17వ వార్డులో మహిళా సంఘాల సొమ్ము స్వాహా చేసిన సిఎఫ్ రోజారాణి పై ఏవిధమైన చర్యలు తీసుకోకపోవటానికి కారణమేమిటని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైతే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తాత్సారం చేయటానికి కారణమేమిటన్నారు.ఇప్పటికైనా సిఎఫ్ నుంచి సొమ్మును వసూలు చేసేందుకు క్రిమినల్ చర్యలు చేపట్టి ప్రభుత్వ ధనాన్ని రాబట్టాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు నాగలక్ష్మి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ బి.భాస్కర రావు, ఐ.బి.రాము, ఎల్ హెచ్ కిషోర్ పాల్గొన్నారు.

కేజీబీవీ లో వినియోగదారుల అవగాహన

విశాలాంధ్ర-హిరమండలం: వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగాశనివారం హిరమండలం లోని కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాల ల్లో వినియోగదారుల అవగాహన కార్యక్రమం ను తహసీల్దార్ ఎన్ని జోగారావు, వినియోగదారుల జిల్లా సెక్రటరీ అందవ రం వెంకట్ సురేష్ లు నిర్వహించారు ఈసందర్భంగా తహసీల్దార్ జోగారావు, సురేష్ లు మాట్లాడు చూ విద్యార్థుల్లారా ఏ వస్తువు ను కొనుగోలు చేసినా వస్తువులు నాణ్యత తూకం సరిగ్గా ఉన్నది లేనిది చూసుకోవాలని కాలపరిమితి తూకం సరిగ్గా ఉన్నది లేనిది చూసుకొని కొనుగోలు చేయాలని ఎప్పుడువస్తువులునుకొనేటప్పుడువినియోగదార ఎడు అప్రమత్తం గా ఉండాలని తూకం లో తేడా వచ్చి నప్పుడు వినియోగదారుల

పోరంనకు పిర్యాదు చేయాలని విద్యార్థుని ల కు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణ వేణి, ఉపాధ్యాయుని లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో మంత్రి కింజరాపు పర్యటన

- 37 మందికి రూ 26 లక్షలు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: నియోజకవర్గంలో ఇప్పటి వరకు 237 మందికి రూ. 2 కోట్ల 30 లక్షలు చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద అందజేసిన మంత్రి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు 2 వేలు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రాజకీయాలకు అతీ తంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ప్రభుత్వం ఆదుకుంటున్నట్లు తెలిపారు. జనవరి నుంచి పేదలకు రూ.25 లక్షలవరకూ వైద్య భీమ సౌకర్యాన్ని కల్పించ నున్నామన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, గత ప్రభుత్వం వైయస్సార్ ఆరోగ్య శ్రీ పేరిట ప్రైవేట్ హాస్పిటల్ కు ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా చెల్లించలేదనీ ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి, మాజీ పిఎస్ఈఎస్ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్, రాష్ట్ర రాష్ట్ర కళింగపామిటీ కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, దేశం మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, కళ్లి నాగిరెడ్డి, కళ్లి లక్ష్మణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి స్పెల్ బి పోటీలకు కవిటి విద్యార్థిని

విశాలాంధ్ర-కవిటి: జిల్లాస్థాయి స్పెల్ బి పోటీలకు కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కాత్యాయని వరప్రసన్న ఎంపిక అయినట్లుహెచ్ఎం ఎన్.విశ్వనాథం తెలిపారు. ఈ మేరకు శనివారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన మండల స్థాయి స్పెల్ బి పోటీలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని కాత్యాయని వర ప్రసన్న ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి స్పెల్ బి పోటీలకు ఎంపికయింది. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైన సందర్భంగా హెచ్ఎం విశ్వనాథం విద్యార్థికి జ్ఞాపికను అందజేసి ఆంగ్ల ఉపాధ్యాయులు జానకిరావు, కృష్ణారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవరావు, మధు, ఉపేంద్ర, జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వాలీబాల్ కిట్టు అందజేత

విశాలాంధ్ర-కవిటి: ప్రభుత్వపాఠశాలవిద్యార్థులకు స్థానిక ఉషోదయ యువజన సంఘ సభ్యులు వాలీబాల్ కిట్‌ను వితరణగా అందించారు. ఈ సందర్భంగాకిట్‌నుపాఠశాలవ్యాయామోపాధ్యాయులకు, విద్యార్థులకు, సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారావు, చక్రధర్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధు, మోహనరావు, రుద్రయ్య, నవీన్, రంగారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయములో స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ

విశాలాంధ్ర -లావేరు: లావేరు మండలంగ్రంథాలయములో శనివారం స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయాధికారి మురపాకశ్రీనివాసరావువిద్యార్థులతో స్వచంద్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రతినెలా మూడవ శనివారం గ్రంథాలయ ఆవరణలోనూ మొక్కలు నాటడం పరిసరాల పరిశుభ్రత చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి వారి పుట్టినరోజుకు గ్రంథాలయానికి ఒక మొక్క తీసుకుని వచ్చి నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు టి. వీరభద్రుడు విద్యార్థులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దోమతెరలు వితరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళంటౌన్: నగరంలో గల నైట్ షెల్టర్ లో దోమ తెరలు నల్లా గౌతమి తన తండ్రి స్వర్గీయ నల్లా నర్సింగరావు జన్మదిన సందర్భంగా తన కుమార్తె, కుమాడు చేతుల మీదుగా నిరాశ్రయులకు శుక్రవారం రాత్రి అందించారు. ఎంతో మంది నిరాశ్రయులు రోడ్లపై నివసిస్తూ దోమలు, కీటకాలతో ఇబ్బందులకు గురవుతుంటారని, వారికి తన వంతు సహాయార్థం శనివారం పట్టణంలోన ఉన్న నైట్‌షెల్టర్ నిరాశ్రయులందరికీ రూ.10వేలు విలువ చేసే దోమతెరలను అందించడం జరిందని పేర్కొన్నారు. తన తండ్రి పేరున నిరాశ్రయులకు అందించడం తన మనస్సుకు ఎంతో సంతోషాన్నిచ్చిందని గౌతమి అన్నారు. తన తండ్రి పేరున ముమ్ముందు మరెన్నో కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవకురాలు సూరాడ పద్మ, నంది ఉమా శంకర్ తదితరులు ఉన్నారు.

భవిష్యత్‌కు బాటలు వేద్దాం మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- యువతతో కలిసి స్వయంగా సైకిల్ తొక్కిన మంత్రి
- డ్రగ్స్ నియంత్రణ విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: భవిష్యత్‌కు బాటలు వేయాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే 25 మంది పోలీసు కానిస్టేబుల్ సుమారు 12 వందల కిలోమీటర్ల ప్రయాణం చేసి యువతు చైతన్య పరచడం అభినందనీయమన్నారు. ఈ మేరకు కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయం నుంచి కొత్తపేట కూడలి వరకు నిర్వహించిన 'అభ్యుదయం' సైకిల్ యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువతతో కలిసి మంత్రి సైకిల్ తొక్కారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ఉత్తరాంధ్రలో చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మత్తు పదార్థాల వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలు, దుష్పరిణామాలపై ప్రజలకు

వివరించారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపననే లక్ష్యంగా విద్యార్థులు, యువత ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ఈగల్ ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీటి పర్యవేక్షణ కోసం సీనియర్ అధికారిని నియమించడం జరిగిందని చెప్పారు. మంచి అలవాట్లు ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని, చెడు అలవాట్లు జీవితాన్ని అంధకారంలోకి

నెట్టేస్తాయని మంత్రి పేర్కొన్నారు. చిన్నతనం నుంచే మంచి-చెడు మధ్య తేడాను గుర్తించి, సన్మార్గంలో నడవాలని, అమ్మానాన్నల కలలను సాకారం చేసేలా యువత ముందుకు సాగాలని సూచించారు. ఏపీలో డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు.సాంకేతి పరిజ్ఞానాన్ని వినియోగించి గంజాయి నిర్మూలక్షంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పోలీస్ యంత్రాంగం కూడా సమర్థవంతంగా పనిచేస్తుందని కితాబిచ్చారు. సమాజ హితం కోసం తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ, 12 వందల కిలోమీటర్లుగా ఈ చైతన్య యాత్రను కొనసాగిస్తున్న 25 మంది పోలీసుల కృషిని ఆయన ప్రత్యేకంగా

అభినందించారు. పాయకరావుపేటలో మొదలైన ఈ యాత్ర ఇచ్ఛాపురంలో త్వరలోనే ముగుస్తుంది అన్నారు.యువతను చైతన్యపరిచే ఈ కార్యక్రమంలో మంత్రి స్వయంగా సైకిల్ తొక్కడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'డ్రగ్స్ వద్దు - భవిష్యత్తు ముద్దు' అనే నినాదాలతో కూడిన గోడపత్రికలను మంత్రి ఆవిష్కరించారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం అందరం కలిసి నడుం బిగిస్తామంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ వల్ల కలిగే కష్టాలు, నష్టాల గురించి ప్రతి ఒక్కరూ చర్చించుకోవాలని, అప్పుడే వీటిని అరికట్టడం సాధ్యమవుతుందని మంత్రి స్పష్టం చేశారు.డ్రగ్స్ నియంత్రణ విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని మంత్రి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వారి నిర్లక్ష్య పాలన వల్లే రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా వేళ్లూనుకుందని విమర్శించారు. డ్రగ్స్ విక్రయించే వారు ఎవరైనా సరే, ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని అన్నారు. చట్టం ముందు తలవంచాల్సిందేనని హెచ్చరించారు. అదే సమయంలో యువత భవిష్యత్తు కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని పేర్కొంటూ, పిల్లలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని మంత్రి సూచించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణమూర్తి, విద్యార్థులు, తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే ధ్యేయం కావాలి

విశాలాంధ్ర-కవిటి: నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు చాలంటూ దాని ద్వారానే పోలియో రహిత సమాజం తయారవుతుందని ఏవో రాణి అన్నారు. ఈ మేరకు శనివారం కవిటిలోని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పల్స్‌పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని కవిటి పురవీధులలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, శ్రీదేవి, సంజన, బానుమతి, రాము, వినీత్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

- ఎంపీడీఓ ఎల్. త్రినాథ్

విశాలాంధ్ర-కవిటి: ప్రతీఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ ఎల్ త్రినాథ్ సూచించారు. ఈ మేరకు శనివారం స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కవిటి, మండల పరిషత్ ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శు భ్రతతోపాటు చుట్టూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని, తద్వారా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంపై అందరికీ ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రతీ పంచాయతీలో పీడీఓలు శానిటేషన్‌లో పాల్గొన్నారు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి

నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఓ బీవీఎస్ రెడ్డి, ఏపీఎం జి. గోవిందరావు, ఎంసీఓ చల్లా జీవన్, ఎన్ఆర్‌జీఎస్ సిబ్బంది, వేతనదారులు పాల్గొన్నారు.

సైకిల్ పై సంకల్ప యాత్ర

విశాలాంధ్ర-కవిటి: ఇచ్ఛాపురం నియోజకవర్గం బూరగాం గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వికలాంగుడు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బి. అశోక్ క్యాంపు కార్యాలయం రామయ్య పుట్టుగ నుంచి తిరుపతి వరకు సైకిల్‌పై సంకల్ప యాత్రకు పూనుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అశోక్ సంకల్ప యాత్రను ప్రారంభించి మాట్లాడుతూ గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తే ఇచ్ఛాపురం నుంచి తిరుపతి వరకు మొక్కును తీర్చుకునే క్రమంలో వికలాంగుడు అయినప్పటికీ ప్రసాద్ ప్రయాణం అభినందనీయమని, ఆ ప్రయాణం ఆ దేవదేవుని ఆశీస్సులతో సుఖాంతంగా గమ్యం చేరుకోవాలని కూటమి ప్రభుత్వానికి మరిన్ని విజయాలు అందించాలని కోరుకున్నట్లు

తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు పొందల కృష్ణారావు, పీఏసీఎస్ అధ్యక్షులు వాసుదేవ్ ప్రధాన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.